చేసుకున్నారు అనే ఈ ఖాతాను చూస్తున్నారు. ఈ నాలుగు విషయాల స్వయం యొక్క ఖాతాను పరిశీలించుకోండి. బాప్‌దాదా కూడా దీని ఫలితం ఏమి చూసారో తర్వాత వినిపిస్తారు. ప్రతి ఖజానాను పరిశీలించుకోవటం ద్వారా ఏమి ప్రాప్తి ఉంది మరియు ఎలా జమ చేసుకోవాలి? ఈ విషయాలు తర్వాత వినిపిస్తాను.

సమయం హద్దుగా ఉంది కదా! హద్దులోకే వస్తున్నాను, నాకు శరీరం లేదు. అద్దెకు తీసుకున్న శరీరం మరియు తాత్కాలిక పాత్ర కొరకు తీసుకున్న శరీరం. అందువలన సమయం కూడా చూడవలసివస్తుంది. బాప్‌దాదాకు ప్రతి బిడ్డను కలుసుకోవటంలో,ప్రతి బిడ్డ యొక్క మధురాతి మధురమైన ఆత్మిక సంభాషణ యొక్క సువాసన తీసుకోవటంలో ఆనందం వస్తుంది. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మూడు కాలాలు తెలుసుకుంటారు కదా! మరియు పిల్లలు కేవలం తమ వర్తమానమే తెలుసుకుంటున్నారు. అందువలన అప్పుడప్పుడు ఒక విధంగా, అప్పుడప్పుడు ఒక విధంగా ఉంటున్నారు కానీ బాప్‌దాదాకి మూడు కాలాలు తెలుసు కనుక వీరు కల్పపూర్వం యొక్క హక్కుదారులు అనే దృష్టితో చూస్తున్నారు. అధికారులు అని. ఇప్పుడు కేవలం కొద్దిగా అలజడిలోకి వచ్చినా కానీ ఇప్పుడిప్పుడే అలజడి, ఇప్పుడిప్పుడే అచంచలం అయిపోతున్నారు. బాప్‌దాదా భవిష్యత్తు యొక్క శ్రేష్టతని చూస్తున్నారు. అందువలన వర్తమానాన్ని చూస్తూ కూడా చూడటం లేదు. ప్రతి బిడ్డలో విశేషత చూస్తున్నారు. విశేషత లేకుండా ఎవరు లేరు. ఇక్కడికి చేరుకున్నారు. ఇదే మొదటి విశేషత. ఏ విశేషత లేకపోయినా బాబాని సమ్ముఖంగా కలుసుకోవటం ఈ భాగ్యం కూడా తక్కువ కాదు. ఇది విశేషతే కదా! ఇది విశేషాత్మల సభ. అందువలనే విశేషాత్మల విశేషతను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

సదా తక్షణమే దానం చేసి మహాపుణ్యం యొక్క శ్రేష్ట సంకల్పం చేసుకునేవారికి, సదా ఎప్పుడో అనేదానిని ఇప్పుడే అనేదానిలోకి పరివర్తన చేసుకునేవారికి, సదా సమయం యొక్క వరదానం తెలుసుకుని వరదానాలతో జోలెను నింపుకునే వారికి, సదా బ్రహ్మాబాబాని అనుసరించి బ్రహ్మాబాబాతో శ్రేష్టరాజ్యాధికారి మరియు శ్రేష్ట పదవికి అధికారి అయ్యేవారికి, సదా బాబాతో కంబైండ్‌గా ఉండేవారికి, ఈ విధమైన సదా సహయోగి, సదా తోడుని నిలుపుకునే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## కర్మాతీత స్థితి ....27-3-85

సదా కర్మాతీతుడైన శివబాబా తన యొక్క అతీతమైన మరియు ప్రియమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న పిల్లలను చూడటానికి చక్రం తిరగుతూ వచ్చారు. ఎలా అయితే భక్తి మార్గంలో మీరందరు చాలా సార్లు పరిభ్రమణ చేసారు. అలాగే ఈ రోజు బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న సత్యమైన బ్రాహ్మణుల స్థానాలను పరిభ్రమణ చేస్తున్నారు. పిల్లలందరి స్థానం చూసారు మరియు స్థితిని కూడా చూసారు. స్థానం రకరకాలుగా విధిపూర్వకంగా అలంకరింపబడి ఉంది. కొంతమందిది స్థూల సాధనాలతో ఆకర్షణ చేసేదిగా ఉంది. కొంతమంది


Created by Universal Document Converter

స్థానం తపస్య యొక్క వైబ్రేషన్స్‌తో ఆకర్షితం చేస్తుంది. కొంతమందిది త్యాగం మరియు భాగ్యం అంటే స్వచ్ఛత మరియు శ్రేష్ట వాయుమండలంతో ఆకర్షించేదిగా ఉంది. కొంతమందిది సాధారణ స్వరూపంలో కూడా కనిపిస్తుంది. ఇలా అన్ని ఈశ్వరీయ స్మృతి స్థానాలు రకరకాల రూపాలలో చూసారు. స్థితి ఏమి చూసారు? దీనిలో కూడా రకరకాల బ్రాహ్మణ పిల్లల యొక్క స్థితిని రకరకాలుగా చూసారు. సమయానుసారం పిల్లలు ఎంత వరకు తయారయ్యారు అనేది చూడటానికి బ్రహ్మాబాబా వెళ్ళారు. బ్రహ్మాబాబా అడిగారు - పిల్లలు సర్వబంధనాల నుండి బంధనముక్తులుగా, యోగయుక్తులుగా, జీవన్ముక్తులుగా, ఎవరెడిగా అయ్యారా? అని. కేవలం సమయం యొక్క నిరీక్షణలో ఉన్నారా లేక ఇలా తయారైపోయారా? లేక సమయం కోసం నిరీక్షిస్తున్నారా? ఇలా బాప్‌దాదాల యొక్క ఆత్మిక సంభాషణ నడుస్తుంది. శివబాబా చెప్పారు చక్రం తిరిగితే బంధనముక్తులుగా, యోగయుక్తులుగా ఎంతవరకు అయ్యారో తెలుస్తుంది అని. ఎందుకంటే బంధనముక్త ఆత్మయే జీవన్ముక్తి స్థితిని అనుభవం చేసుకుంటుంది. ఏ హద్దు యొక్క తోడు ఉండకూడదు అంటే బంధనాలకి అతీతంగా ఉండాలి. ఒకవేళ ఏ రకంగా అయినా చిన్నదైనా, పెద్దదైనా, స్థూలంగా అయినా లేక సూక్ష్మంగా అయినా మనస్సు ద్వారా అయినా లేక కర్మ ద్వారా అయినా హద్దు యొక్క ఆధారం ఉంటే అది బంధనాల నుండి తొలగనివ్వదు. ఇది చూపించటానికి బ్రహ్మాబాబాని ఈ రోజు విశేషంగా షైర్ చేయించాను. ఏమి చూసారు?

చాలా మంది పిల్లలు పెద్ద పెద్ద బంధనాల నుండి ముక్తి అయిపోయారు. స్పష్టంగా కనిపించేటటువంటి బంధనాలు లేక త్రాళ్ళు ఏవైతే ఉన్నాయో వాటి నుండి తొలగిపోయారు. కానీ ఇప్పుడు ఏవైతే కొన్ని కొన్ని అతి సూక్ష్మ బంధనాలు లేక త్రాళ్ళు ఉండిపోయాయో వీటిని లోతైన బుద్ధి లేకుండా చూడలేరు మరియు తెలుసుకోలేరు. ఈరోజులల్లో వైజ్ఞానికులు కూడా సూక్ష్మ వస్తువులను శక్తిశాలి అద్దం ద్వారా చూస్తున్నారు. సాధారణంగా చూడలేకపోతున్నారు. అలాగే సూక్ష్మంగా పరిశీలించే శక్తిద్వారా ఆ సూక్ష్మ బంధనాలను చూడగలరు మరియు లోతైన బుద్ధి ద్వారా తెలుసుకోగలరు. ఒకవేళ పైపైరూపాన్ని చూస్తే లోతైన వాటిని చూడని కారణంగా, తెలుసుకోని కారణంగా స్వయాన్ని బంధనముక్తులుగానే అనుకుంటున్నారు. బ్రహ్మాబాబా అటువంటి సూక్ష్మ ఆధారాన్ని పరిశీలించారు. అన్నింటికంటే ఎక్కువగా రెండు రకాలైన ఆధారాలను చూసారు.
1. అతి సూక్ష్మ స్వరూపంతో ఎవరో ఒకరిని సేవలో సూక్ష్మంగా సహయోగిగా చేసుకుంటున్నారు. దీనిలో కూడా అనేక రకాలుగా చూసారు. సేవలో సహయోగి అయిన కారణంగా, సేవలో వృద్ధి చేయటానికి నిమిత్తమయిన కారణంగా లేదా విశేషంగా ఏదో ఒక విశేషత ఉన్న కారణంగా, విశేషగుణం ఉన్న కారణంగా, విశేషంగా కొన్ని సంస్కారాలు కలిసిన కారణంగా మరియు సమయానుసారం వారి నుండి ఎక్కువ సహాయం లభిస్తున్న కారణంగా ఇలాంటి కారణాలతో అంటే వారు సేవలో తోడుగా ఉండే సహయోగులే కానీ విశేషంగా లొంగుపాటులోకి వచ్చేసి సూక్ష్మ తగుల్పాటులోకి వచ్చేస్తున్నారు. దీని పరిణామంగా అది బాబా ఇచ్చినది అనేది మర్చిపోతున్నారు. వీరు చాలా మంచి సహయోగులు అని భావిస్తున్నారు. మంచి విశేషతా స్వరూపులు, గుణవంతులు అని భావిస్తున్నారు. కానీ సమయానుసారం బాబా వారిని అలా మంచిగా తయారుచేసారు అనేది మర్చిపోతున్నారు. సంకల్పమాత్రంగా అయినా ఏ ఆత్మతో అయినా బుద్ధి యొక్క లొంగుపాటు ఉంటే ఆ తగుల్పాటు ఆధారంగా అయిపోతుంది. సాకార


Created by Universal Document Converter

రూపంలో సహయోగి అయిన కారణంగా సమయానికి బాబాకి బదులు మొదట వారు జ్ఞాపకం వస్తారు. రెండు, నాలుగు నిముషాలు అయినా స్థూల ఆధారం స్మృతిలోకి వస్తే ఆ సమయంలో బాబా ఆధారం స్మృతిలోకి వస్తుందా? రెండవ విషయం- ఒకవేళ రెండు నిమిషాలు అయినా, నాలుగు నిమిషాలు అయినా స్మృతి యాత్ర యొక్క లింక్ (సంబంధం) తెగిపోతే తెగిపోయిన తర్వాత మరలా జోడించటానికి శ్రమ చేయవలసి వస్తుంది. ఎందుకంటే నిరంతరంలో తేడా వచ్చేసింది కదా! మనస్సులో మనోభిరాముడికి బదులు ఏదో ఒక వైపు, ఏదో ఒక కారణంగా మనస్సు యొక్క తగుల్పాటు ఉంటుంది. వీరితో మాట్లాడటం మంచిగా అనిపిస్తుంది. వీరితో కూర్చోవటం మంచిగా అనిపిస్తుంది.“ వీరితోనే” ఈ మాట వచ్చింది అంటే మనస్సులో నలుపు ఉన్నట్లే. వీరితోనే అనే సంకల్పం వచ్చింది అంటే బలహీనతలోకి వచ్చేసినట్లే. అందరు మంచిగా అనిపించాలి కానీ వీరే ఎక్కువగా మంచిగా అనిపిస్తున్నారు అనకూడదు. అందరిపై ఆత్మిక స్నేహం పెట్టుకోవటం, మాట్లాడటం లేక సేవలో సహయోగం తీసుకోవటం లేక ఇవ్వటం ఇది వేరే విషయం. విశేషత చూడండి, గుణం చూడండి కానీ వీరిదే ఈ గుణం చాలా మంచిది అని మధ్యలోకి తీసుకురాకండి. “ వీరిదే” అనే మాట అలజడి చేస్తుంది. దీనినే తగుల్పాటు అంటారు. బయటికి సేవా రూపంగానే ఉంటుంది, ఎంత జ్ఞానీ అయినా యోగీ అయినా అని వీరితోనే యోగం చేయాలి, వీరి యోగం మంచిది అనే మాట రాకూడదు. వీరే సేవలో సహయోగి అవుతారు, వీరే సహయోగిగా కావాలి... అనకూడదు. తగుల్పాటు యొక్క గుర్తు అర్థమైందా? అందువలన ఈ మాటను తొలగించండి. అందరూ మంచి వారే. విశేషతలను చూడండి. సహయోగి అవ్వండి మరియు అందరిని సహయోగిగా చేయండి. కానీ మొదట ఈ తగుల్పాటు అనేది కొద్దిగానే ఉంటుంది ఆ తర్వాత పెరుగుతూ, పెరుగుతూ విరాటరూపం అవుతుంది. తర్వాత స్వయమే దాని నుండి తొలగించుకోవాలన్నా తొలగించుకోలేరు. ఎందుకంటే గట్టి దారంగా అయిపోతుంది. మొదట చాలా సూక్ష్మంగా ఉంటుంది, తర్వాత గట్టిగా అయిపోతుంది. ఆ తర్వాత త్రెంచటం కూడా కష్టం అయిపోతుంది. మనకి బాబా ఒక్కరే ఆధారం, ఏ మానవాత్మల ఆధారం ఉండ కూడదు. బాబా ఏ సహయోగిని నిమిత్తంగా చేసినా కానీ తయారు చేసిన వారిని మర్చిపోకండి. బాబా తయారుచేసారు ఇలా బాబా మధ్యలోకి రావటం ద్వారా ఎక్కడ బాబా ఉంటారో అక్కడ పాపం ఉండదు. బాబా మధ్యలో తొలగిపోతే పాపం వస్తుంది.

రెండవ విషయం – ఏవోక సాధనాలని ఆధారంగా చేసుకుంటున్నారు. సాధనాలు ఉంటే సేవ చేస్తారు, సాధనాలలో కొద్దిగా పైకి, క్రిందకి అయినా సేవ కూడా పైకి, క్రిందకి అవుతుంది. సాధనాలను కార్యంలో ఉపయోగించటమనేది వేరే విషయం. కానీ సాధనాలకు వశమై సేవ చేయటమనేది సాధనాలను ఆధారంగా తీసుకోవటం. సాధనాలు సేవ యొక్క వృద్ధి కోసం ఉన్నాయి. అందువలన ఆ సాధనాలను అలాగే కార్యంలోకి తీసుకురండి. సాధనాలను ఆధారం తీసుకోకండి. ఆధారం ఒకే బాబా. సాధనాలు వినాశి. వినాశీ సాధనాలను ఆధారంగా తీసుకోవటం అంటే ఎలా అయితే సాధనాలు వినాశీయో అలాగే స్థితి కూడా అప్పుడప్పుడు చాలా ఉన్నతంగా, అప్పుడప్పుడు మధ్యంగా, అప్పుడప్పుడు క్రిందకి మారిపోతుంది. అవినాశిగా, ఏకీరస స్థితి ఉండదు. కనుక వినాశీ సాధనాలను ఆధారంగా, తోడుగా చేసుకోకండి. ఇవి నిమిత్తమాత్రంగా, సేవ కోసం ఉన్నాయి. సేవార్థం కార్యంలో ఉపయోగించాలి మరలా అతీతం అయిపోవాలి. సాధనాల ఆకర్షణలో


Created by Universal Document Converter

మనస్సు ఆకర్షితం కాకూడదు. ఈ రెండు రకాల సూక్ష్మ ఆధారాలను బాబా చూసారు. కర్మాతీతస్థితి పొందాలంటే ప్రతి వ్యక్తికి, వస్తువుకి మరియు కర్మబంధనకి అతీతం అవ్వాలి. అతీతం అవ్వటాన్నే కర్మాతీత స్థితి అంటారు. కర్మాతీతమంటే కర్మకు అతీతం అవ్వటంకాదు. కర్మ బంధనాలకు అతీతం అవ్వటం. అతీతంగా అయ్యి కర్మచేయాలి. కర్మాతీత స్థితి అంటే బంధనముక్త, యోగయుక్త, జీవన్ముక్తి స్థితి. విశేషంగా బాబా మరొక విషయం ఏమి చూసారంటే, సమయానుసారం ఇప్పుడు కొంతమంది పిల్లలు పరిశీలనాశక్తిలో చాలా బలహీనంగా ఉన్నారు. పరిశీలించలేకపోతున్నారు అందువలనే మోసపోతున్నారు. పరిశీలనాశక్తి బలహీనంగా ఉన్న కారణంగా బుద్ధి యొక్క సంలగ్నత ఏకాగ్రంగా ఉండటంలేదు. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ పరిశీలనాశక్తి స్వతహాగానే పెరుగుతుంది. ఏకాగ్రత అంటే ఒకే బాబా యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండటం. ఏకాగ్రతకి గుర్తు - సదా ఎగిరేకళ యొక్క అనుభూతి యొక్క ఏకీరసస్థితి ఉంటుంది. ఏకీరసం అంటే ఒకే వేగంతో ఉండటం అని కాదు. ఏకీరసస్థితి అంటే సదా ఎగిరేకళ యొక్క అనుభూతి ఉండాలి. దీనిలో ఏకీరసం అవ్వాలి. నిన్న ఉన్నదాని కన్నా ఈరోజు శాతం పెరగాలి దీనినే ఎగిరేకళ అని అంటారు. స్వఉన్నతకి మరియుసేవాఉన్నతికి పరిశీలనాశక్తి చాలా అవసరం. పరిశీలనాశక్తి బలహీనంగా ఉన్న కారణంగా తమ బలహీనతలను బలహీనతగా భావించటం లేదు. ఇంకా ఈ బలహీనతలను దాచుకోవటానికి, సిద్ధి చేయటానికి మొండిగా అవుతారు. ఈ రెండు విషయాలు దాచుకోవడానికి సాధనాలు. లోపల అనుభవం అవుతూ ఉంటుంది కానీ పూర్తి పరిశీలనాశక్తి లేని కారణంగా స్వయాన్ని సత్యంగా, తెలివైనవారిగా సిద్ధి చేసుకుంటారు. కర్మాతీతంగా అవ్వాలి కదా! నెంబర్ అయితే తీసుకోవాలి కదా! అందువలన పరిశీలించుకోండి. యోగయుక్తంగా అయ్యి మంచిగా పరిశీలనాశక్తిని ధారణ చేయండి. ఏకాగ్రబుద్ధితో పరిశీలించుకోండి. అప్పుడు ఏదైనా సూక్ష్మ లోపం ఉంటే అది స్పష్టంగా కనిపిస్తుంది. నేను చాలా సత్యంగా ఉన్నాను, చాలా మంచిగా నడుస్తున్నాను, నేను కర్మాతీతంగా అవుతాను అని భావించకండి. సమయం వచ్చినప్పుడు ఈ సూక్ష్మబంధనాలు ఎగరనీయకుండా చేస్తాయి. తమ వైపు ఆకర్షితం చేసుకుంటాయి. ఆ సమయంలో ఏమి చేస్తారు? బంధింపబడిన వ్యక్తి ఒకవేళ ఎగరాలనుకున్నా ఎగురుతాడా లేక క్రిందకు వచ్చేస్తాడా? ఈ సూక్ష్మ బంధన సమయానికి నెంబర్ తీసుకోవటంలో, వెంట నడవటంలో,ఎవరెడి అవ్వటంలో బంధన అవ్వకూడదు. అందువలన బ్రహ్మాబాబా పరిశీలిస్తున్నారు - ఎవరైతే ఈ ఆధారాన్ని ఆధారంగా భావిస్తున్నారో అది ఆధారం కాదు రాయల్ దారం. బంగారు లేడి యొక్క ఉదాహరణ ఉంది కదా! అది సీతను ఎక్కడకు తీసుకువెళ్ళింది? ఈ బంధన కూడా బంగారు లేడి వంటిది. దీనిని బంగారంగా భావించటం అంటే మీ శ్రేష్ఠ భాగ్యాన్ని పోగొట్టుకోవటం. బంగారం కాదు, పోగొట్టుకోవటం. సీత రాముడిని పోగొట్టుకుంది. అశోకవాటికను పోగొట్టుకుంది.

బ్రహ్మాబాబాకు పిల్లలపై విశేషమైన ప్రేమ ఉంది, అందువలనే బ్రహ్మాబాబా సదా పిల్లలను తన సమానంగా ఎవరెడీగా బంధనముక్తులుగా చూడాలనుకుంటున్నారు. బ్రహ్మాబాబా బంధనముక్తంగా అయిన యొక్క దృశ్యం చూసారు కదా? ఎంత సమయంలో ఎవరెడి అయ్యారు? ఏ బంధనలో అయినా బంధింపబడ్డారా? బ్రహ్మాబాకి ఫలానా వారు అక్కడ ఉన్నారు, ఫలానా వారు ఇక్కడ ఉన్నారు, ఫలానా వారు సేవా సహయోగులు అని జ్ఞాపకం వచ్చిందా? కనుక ఎవరెడి యొక్క పాత్ర మరియు కర్మాతీత స్థితి యొక్క పాత్ర చూసారు కదా! ఎంత పిల్లలపై అతి


Created by Universal Document Converter

ప్రేమ ఉండేదో అంతగానే అతీతస్థితి చూసారు కదా! బాబా పిలవగానే పిల్లలు వచ్చేవారు, మరలా వెళ్ళిపోయేవారు. అందరి కంటే పిల్లలపై బ్రహ్మాబాబాకి చాలా ఎక్కువ ప్రేమ ఉండేది. ఎంత ప్రేమయో అంత అతీతం. అతీతం అవ్వటం చూసారు కదా! ఏదైనా వస్తువు లేదా భోజనం తయారు చేస్తున్నప్పుడు అది తయారైపోయిన తర్వాత హద్దులను వదిలేస్తుంది కదా! అలాగే సంపూర్ణం అవ్వటం అంటే హద్దులను వదిలేయటం. హద్దులను వదిలేయటం అంటే అతీతంగా అయిపోవటం. ఒకే అవినాశీ ఆధారం ఉండాలి. ఏ వ్యక్తిని, వైభవాన్ని, వస్తువుని ఆధారంగా చేసుకోకూడదు. దీనినే కర్మాతీత స్థితి అంటారు. ఎప్పుడు దాయకండి. దాయటం ద్వారా మరింత వృద్ధి అవుతూ ఉంటుంది. విషయమేమి పెద్దగా ఉండదు కానీ ఎంత దాస్తారో అంత విషయాన్ని పెంచుకుంటారు. ఎంత స్వయాన్ని సత్యంగా ఋజువు చేసుకోవటానికి ప్రయతిస్తారో అంత విషయం పెరుగుతూ ఉంటుంది. ఎంత మొండిగా ప్రయత్నిస్తారో అంతగా విషయం పెరుగుతూ ఉంటుంది. అందువలన విషయాన్ని పెద్దది చేయకండి. చిన్న రూపంతోనే సమాప్తి చేయండి. అప్పుడు సహజమవుతుంది మరియు సంతోషం ఉంటుంది. ఈ విషయం వచ్చింది. ఇది దాటేసాను, విజయీ అయ్యాను అనే సంతోషం ఉంటుంది. విదేశీయులు కర్మాతీత స్థితి పొందాలి అనే ఉత్సాహ ఉల్లాసాలలో ఉన్నారు కదా! డబుల్ విదేశీ పిల్లలకు బ్రహ్మాబాబా విశేషంగా సూక్ష్మ పాలన ఇస్తున్నారు. ఇది ప్రేమ యొక్క పాలన. శిక్షణ కాదు. ఎందుకంటే బ్రహ్మాబాబా విశేషంగా మీకు విశేష ఆహ్వానంతో జన్మ ఇచ్చారు. బ్రహ్మాబాబా యొక్క సంకల్పంతో విశేషంగా మీరు జన్మ తీసుకున్నారు. బ్రహ్మ సంకల్పంతో సృష్టి రచించాడు అంటారు కదా! బ్రహ్మ సంకల్పం ద్వారానే ఇంత మంది బ్రాహ్మణుల యొక్క సృష్టి రచింపబడింది. మీరు బ్రహ్మ సంకల్పం ద్వారా, ఆహ్వానం ద్వారా రచింపబడిన విశేషాత్మలు. గారాభమైవారు అయిపోయారు కదా? మీరు తీవ్రపురుషార్థం చేసి మొదటి నెంబర్‌లోకి వచ్చే ఉత్సాహ ఉల్లాసాలతో ఉండాలని బ్రహ్మాబాబా భావిస్తున్నారు. విదేశీ పిల్లలకు విశేషతల ద్వారా విశేష శృంగారం చేసే విషయాలు నడుస్తున్నాయి. ప్రశ్న వేస్తారు, మరలా తొందరగా అర్థం చేసుకుంటారు కూడా,తెలివైనవారు. అందువలనే బాబా తన సమానంగా సర్వబంధనాలకు అతీతంగా మరియు ప్రియంగా అయ్యే సైగ చేస్తున్నారు. ఎదురుగా ఉన్నవారికే చెప్తున్నాను అనుకోకండి. అందరికీ చెప్తున్నాను. బాబా ముందు దేశ,విదేశ బ్రాహ్మణ పిల్లలందరు ఉంటారు. ఈరోజు ఆత్మిక సంభాషణ చేస్తున్నాను. ముందు సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఫలితం చాలా మంచిగా ఉంది అని చెప్పాను కదా! దీని ద్వారా వృద్ధి పొందేవారు అని ఋజువు అవుతుంది. మీరు ఎగిరేకళలోకి వెళ్ళేవారు అని ఋజువు అవుతుంది. యోగ్యతను చూసి సంపూర్ణ యోగి అయ్యే సైగ చేస్తున్నారు. మంచిది.

సదా కర్మ బంధన ముక్తులకు, యోగయుక్తంగా ఉండే ఆత్మలకు, సదా ఒకే బాబాను ఆధారంగా చేసుకునే పిల్లలకు, సదా సూక్ష్మ బలహీనతలను కూడా తొలగించుకునే పిల్లలకు, సదా ఏకాగ్రత ద్వారా పరిశీలించే శక్తిశాలి ఆత్మలకు, సదా వ్యక్తి మరియు వస్తువు యొక్క వినాశీ ఆధారాలకు అతీతంగా ఉండే పిల్లలకు, ఈ విధంగా బాబా సమానంగా జీవన్ముక్తులుగా, కర్మాతీత స్థితిలో ఉండే విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter